

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## కార్పోరేషన్‌లో నూతన ఆధార్ కేంద్రం ప్రారంభించిన : కమీషనర్



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** నెల్లూరు కార్పోరేషన్ కమీషనర్ వైఓ నందన్ కార్యాలయ ప్రాంగణం పురసేవా విభాగం నందు నూతన ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభించారు. ఇందులో మొదటి సర్వీస్‌గా కమీషనర్ ఆదార్‌సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెకటర్ మాధురి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు శేషగిరిరావు, రహంతుజానీ, సచివాలయం విభాగం సూపరిండెంట్ నరేంద్ర, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, డిసెంబరు 6, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 22676 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.999 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి50, పెన్నా డెల్టా 0, కండలేరు వరద కాలువకు 2000 క్యూసెక్కులు, పెన్నా నదికి 19950 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం100.035మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## కార్యకర్తల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత

- కార్యకర్తలకు అండగా ఉంటూ, పురిటి గడ్డ రుణం తీర్చుకుంటా
- మంత్రి పొంగూరు నారాయణ
- మా నాన్నకు సాయం చేయడమే తెలుసు.. కుమార్తె షరిణి
- గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగిన వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ కార్యక్రమం
- ఈ రోజు 303 మంది కార్యకర్తలకు 76 లక్షల 25 వేల రూపాయలు చెక్కులు పంపిణీ







**నెల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త-వైద్యం** కార్యకర్తలకు అండగా ఉంటూ పురిటి గడ్డ రుణం తీర్చుకుంటామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరులోని గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో సిటీ నియోజకవర్గానికి సంబంధించి కార్యకర్తల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ క్యాంపు కార్యాలయం పసుపుమయంగా మారింది. కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తానని మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. వారి సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఏడాదికి 10 కోట్ల సొంత నిధిని కార్యకర్తల సంక్షేమానికి కేటాయించిన ఆయన ఈ విడతలో 303మందికి ఒక్కొక్కరికి 25 వేల వంతున కుమార్తె షరణీతో కలిసి 76,25 లక్షల రూపాయల చెక్కులను కార్యకర్తలకు అందజేశారు. ఇప్పటి వరకు మూడు కోట్ల అరవై లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. తనను గెలిపించిన ప్రజలకు, తనను భుజాలపై మోసే కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. చెక్కులు అందుకున్న కార్యకర్తలందరూ మంత్రి పొంగూరు నారాయణతో పాటు, షరణికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలను గుర్తుపెట్టుకుని, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక మంత్రి పొంగూరు నారాయణ అంటూ వారు కొనియాడారు. కుటుంబ సభ్యుల సహకారంతో కార్యకర్తలకు ఆర్థిక సాయం చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. అనంతరం మంత్రి కుమార్తె షరణి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు సాయం చేయడం మాత్రమే తన తండ్రికి తెలుసని, పేదరికంలో పుట్టాడు కాబట్టే.. నిరుపేదల కష్టాలను తెలుసుకున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తన తండ్రి తూచా తప్పకుండా నెరవేరుస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తున్నారని వెల్లడించారు. 2024 ఎన్నికల ప్రచారంలో తన తండ్రిని చాలా మంది చాలా మాటలన్నారని ఆమె గుర్తు చేశారు. మా నాన్న మాటల మనిషి కాదని, చేతల మనిషని ఇప్పుడు అందరికి అర్థం అవుతుందన్నారు. నెల్లూరు నగరాన్ని మెట్రోపాలిటిన్ సిటీ చేసే దిశగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఎన్నికల ఫలితాలు రాకముందే కార్యకర్తల కోసం ఏడాదికి పది కోట్లు కేటాయించాలని తమ కుటుంబం నిర్ణయించిందన్నారు. ఆ నిధి నుంచి కార్యకర్తలకు విడతల వారీగా సహాయం చేస్తున్నామని అన్నారు. దేశంలో ఏ నేతా చేయని విధంగా కార్యకర్తలకు తన తండ్రి ఆర్థిక సహాయం చేస్తున్నారని అన్నారు. తోపుడు బండ్లు, సహాయనిధి చెక్కులు తీసుకొన్న వారి కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందన్నారు. 63 మందికి తన చేతుల మీదుగా తోపుడు బండ్లు, ఇస్త్రీ బండి, 7 ట్రై సైకిళ్ల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. చిన్న తనంలో తన తండ్రి ఎన్నో ఇబ్బందులు పడ్డాని, కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చారని అన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని నాయకుడయ్యారని శరణి తెలిపారు. అందరి మన్ననలు పొందుతూ ప్రజా నాయకుడిగా ముందుకు సాగుతున్నారని ఆమె మీడియాకు తెలిపారు. నాన్న బాటలో నడుస్తూ మీకందరికి అండగా ఉంటానని శరణి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ కపిరా శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, డివిజన్‌కు సంబంధించిన కార్పొరేటర్లు, ప్రెసిడెంట్లు, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వట్టిగుంట



**కావలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సిఎం వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాడేపల్లిలోని వైసిపి కార్యాలయంలో పట్టణ జగన్ యువసేన నాయకులు వట్టిగుంట మధు బాబుచౌదరి, మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పరిస్థితులను వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా వారిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా 2029 ఎన్నికలకు ఇప్పటి నుండే గ్రామస్థాయినుంచి పార్టీని బలోపేతంచేసి సన్నదం కావాలని తెలిజేయడం జరిగిందన్నారు.

## అర్ధరాత్రి టార్టర్‌తో యూరియా తరలింపు; అడ్డుకున్న రైతులు



**కలిగిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** రైతులకందాల్సిన యూరియా పక్కదారి పడుతున్నా పట్టించుకునే నాదుడేలేడు. యూరియా అందడంలేదని రైతులు ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. ప్రభుత్వమేమో రైతులకు సరిపడా యూరియా అందిస్తున్నామని ప్రకటిస్తున్నాకొందరు చేతివాటంతో వచ్చిన యూరియా పక్కదారి పడుతుంది. రైతులేమో బ్లాక్‌లో యూరియా అధిక ధరలకు కొంటున్నారు. బాదిత రైతులు వివరాల మేరకు కలిగిరి మండలం కుడుముల దిన్ని పాడు సొసైటీనుండి శుక్రవారం అర్ధ రాత్రి యూరియాలోడుతో ఓటాక్టర్ పక్కమండలమైన కొండాపురం రూటున వెళ్తుంది. అనుమానం వచ్చిన రైతులు టాక్టర్‌ను అడ్డుకొని వివరాలు అడగగా కుడుముల దిన్నిపాడుసొసైటీనుండి యూరియా కొనుగోలు చేసి కొండాపురం మండలం ఇస్కపాలెం తీసుకెళ్తున్నట్లు టాక్టర్లో ఉన్న వ్యక్తులు తెలిపారన్నారు. దీనితో అర్ధరాత్రి వేళ క్రిష్ణారెడ్డిపాళెం, కుడుముల దిన్నిపాడు రైతులు కలసి టాక్టర్‌ను అడ్డుకున్నారు. విషయం పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయమన్నారన్నారు. అయితే సంభందిత అద్యక్షుడే ఫోన్‌చేసి టాక్టర్‌ని వదిలేయమని చెప్పడంతో గత్యంతరం లేక యూరియా టాక్టరును వదిలి వేసినట్లు అడ్డుకున్న రైతలలో పుల్లయ్య అనేరైతు తెలిపారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకొని సంభందిత అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇదేవిషయమై కుడుముల దిన్నిపాడు సొసైటీ అధికారి ఖాజా మస్తాన్‌ను వివరణ కోరగా తాము నిబందనలప్రకారమే యూరియా అమ్మకాలు చేస్తున్నామన్నారు.

## సిద్దవరంలో జిల్లా వైద్యబృందం పర్యటన



**రాపూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త** మండలంలోని సిద్ద వరం పంచాయితీలో శనివారం జిల్లా వైద్యబృందం పర్యటించింది. గ్రామానికి చెందిన మాడల సంతోషి అనే 5 సంవత్సరాల పాప రెండు రోజుల క్రింతం నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది. ఈ పాప స్క్రబ్ టైపస్‌తో మృతి చెందింది ఎమో అన్న అనుమానంతో వైద్య బృందం పాప ఇంటిపక్కల వున్న వారి రక్తనమూనాలు సేకరించి జిల్లా ప్రధాన ఆసుపత్రికి పరిక్షల నిమిత్తం పంపారు. గ్రామంలో బ్లీచింగ్ చల్లించి స్ప్రే చేయించారు. నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ జి. విజయ్ విష్ణు, డాక్టర్ హేమంత్, డాక్టర్ కరిముల్లా, ఎల్‌టీ భగవాన్, వేపినాపి పిహెచ్‌సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పరిష్కారంలో అధికారులు, నాయకులు చొరవ చూపాలి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కొడవలూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కరించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వివిద సమస్యలపై ప్రజల వద్దనుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం స్థానిక నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని కోరారు. ప్రతి నాయకులు వారంలో ఒక్కరోజైనా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేటాయించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని తెలిపారు. ఇళ్ళులేని పేదవారికి ఈనెల 14లోపు ఆయా గ్రామ సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. రోడ్లు, డ్రైన్లు, పాఠశాల భవనాలు, ఇల్లు, ఇంటిస్తలాలు ఇతర సమస్యలపై పలు అర్జీలు వచ్చాయన్నారు. వీటి పరష్కారం కోసం అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డి, ఎంపిడిఓ సుబ్బారావు, టిడిపి మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లునాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కరకట్ట మల్లికార్జునరావు, ఎంపిటిసి రాజా, తువ్వార ప్రవీణ్‌కుమార్,, సొసైటి డైరెక్టర్ పంది శ్రీనివాసులు, గౌతమ్‌నగర్ ఉపసర్పంచ్ కరేటి నవీన్, కొవూరు వెంకటి, నక్క రమణయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీదత్తాత్రేయ సిద్ద మంగళ పూర్ణాహుతి హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

- ఓం శ్రీ దత్తాత్రేయ నమః నాదంతో ప్రతిధ్వనించి మైపాడు సముద్ర తీరం
- శ్రీరామానంద భారతీ స్వామి వారి సారధ్యంలో వైభవంగా శ్రీ దత్త హోమ పూర్ణాహుతి పూజా మహోత్సవం





**ఇందుకూరుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం మైపాడు సముద్ర తీరం ఆధ్యాత్మిక శోభసంతరించుకుంది. దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పూజ్యశ్రీ రామానంద భారతి స్వాముల వారు విశిష్ట అతిధులుగా విచ్చేసి నిర్వహించిన శ్రీ దత్తాత్రేయ సిద్ద మంగళ పూర్ణాహుతి హోమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి శ్రీ దత్తాత్రేయ సిద్ద మంగళ పూర్ణాహుతి హోమంలో పాల్గొని శ్రీరామానంద భారతి స్వాముల వారిచే వేద ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ శ్రీగణపతి సచ్చిదానంత స్వామి వారు తలపెట్టిన 33 కోట్ల సిద్ద మంగళ పారాయణ దీక్షలో ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు 120 రోజుల పాటు సామూహికంగా సిద్దమంగళ స్తోత్ర పారాయణం చేస్తున్నారన్నారు. మైపాడు వేదికగా పవిత్ర సాగర తీరంలో శ్రీ దత్తాఏయ సిద్ద మంగళ పూర్ణాహుతి హోమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, మత్స్యకార నాయకులు పామంజ నరసింహ, సురేంద్ర, మారుబోయిన జనార్ధన్ గౌడ్, ముంగర గోపాల్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- జిల్లాలో రైతుల అవసరాల మేరకు యూరియాను సరఫరా చేయాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, కలెక్టరేట్, డిసెంబర్ 6, ప్రభాతవా** జిల్లాలో రైతుల అవసరాల మేరకు యూరియాను సరఫరా చేయాలని, యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శనివారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఎంపిడివోలు, తహశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులతో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణితో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీలో ఎవరైనా సరే అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు సేవాకేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీల ద్వారా అవసరమైన యూరియాను రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. బహిరంగ మార్కెట్‌ల్లోని ఏజెన్సీల్లో అదనంగా యూరియా నిల్వలు చేయడం, అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తిస్తే కేసుల నమోదు చేస్తామన్నారు. విజిలెన్స్, ఇంటలిజెన్స్ అధికారులు నిరంతరం నిఘా వుంచాలని ఆదేశించారు. వ్యవసాయఅధికారులు, తహశీల్దార్లు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగుమందులు అన్నింటిని సకాలంలో అందించడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచించారు.

**ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సాదా బైనామా సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను పూర్తిగా అర్థం చేసుకుని సాదా బైనామా భూముల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ హిమాన్షుశుక్ల ఆదేశించారు. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్సులో సాదాబైనామా భూముల విషయమై తహశీల్దార్లతో కలెక్టర్ చర్చించారు. క్షేత్ర స్థాయిలో విచారించి, వీలైనంత వరకు హక్కుదారులకు న్యాయం జరిగేలా సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వున్నాయన్న కలెక్టర్, సంక్రాంతి తర్వాత రెవెన్యూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులందరూ ఒక గ్రామాన్ని టార్గెట్ చేసుకుని ఈ నెలాఖరులోగా ఆ గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను అధ్యయనం చేసి, మొదటి చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కనీసం 60% శాతం మేర ఆ గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కరించాలనే లక్ష్యం నిర్దేశించుకుని పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా వ్యవసాయాధికారి సత్యవేణి, మార్క్‌ఫెడ్ డిఎం పవన్‌కుమార్, ఇంటిలిజెన్స్ సిఐ నరసింహారావు, సివిల్ సప్లయిస్ అధికారులు లీలారాణి, అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

- మంత్రి నారాయణ
- ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరూపయోగంగా ఉన్న మరుగుదొడ్లను పరిశీలించిన మంత్రి
- మోడ్రన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశం
- ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డితో కలిసి పర్యటించిన మంత్రి



**నెల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరూపయోగంగా ఉన్నటువంటి ప్రజా మరుగుదొడ్లను రాష్ట్ర పురపాలక పట్టణభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి తీసుకెళ్లారు . ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి రోడ్డు పనులకు ఎస్టిమేషన్ సిద్దం చేయాలని, మోడరన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మరుగుదొడ్ల సమస్యతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని సురేష్ తన దృష్టికి తీసుకుని వచ్చారని తెలిపారు. ఆ ప్రాంతాన్ని అధికారులతో వచ్చి పరిశీలించామని మోడ్రన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఆర్టీసీ ప్రయాణికులతో పాటు స్థానికులు కూడా వీటిని ఉపయోగించుకోవచ్చన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సందులో రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్ ఇవ్వాలని కోరినట్లు మంత్రి అన్నారు. కూటమిది ప్రజా ప్రభుత్వమని.. సమిష్టి కృషితోనే రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్నామని మంత్రి నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమీషన్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కోస్తా ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి IPS ని మర్యాదపూర్వకంగా కలిసిన శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర





**నెల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త -వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర దక్షిణ కోస్తా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రజా శాంతి భద్రత అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సర్వశ్రేష్ట త్రిపాఠి సూచన మేరకు ఎస్పీ డాక్టర్ అజితా వేజెండ్లతో చర్చించిన పిదప పోలీసు అధికారుల సేవల నిర్వహణను బలోపేతం చేయడం కోసం సహకారాన్ని ప్రకటిస్తూ బీద రవిచంద్ర 5 బొలెరో నియో వాహనాలు పోలీసు శాఖకు అందజేయడానికి అంగీకరించారు. ఈ వాహనాలు కింద పోలీసు స్టేషన్ల అధికారులకు అందజేయనున్నారు. అల్లూరు, బోగోలు, దగదర్తి, ఎస్సైలు, కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, కావలి రూరల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అధికారులు తమ విధుల్లో ఉన్నప్పుడు త్వరితగతిన స్పందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో కదలికలు సులభతరం చేసేందుకు, ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ జీపులు దోహదపడతాయి. ప్రజా భద్రత, శాంతి పరిరక్షణలో ముందు వరుసలో సేవలు అందిస్తున్న పోలీసు శాఖకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

## చేజర్లలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**చేజర్ల డిసెంబర్ 6 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని చేజర్ల ఎంపిపి ఎస్ మెయిన్ పాఠశాల భవితాకేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జి ఇందిరా,డిసి మస్తానయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగుల గురించి వివరించారు. సర్వశిక్షా భియాన్ ద్వారా కల్పిస్తున్న సదుపాయాలను గురించి వివరించారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. దివ్యాంగులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు అదిరోహించాలని సూచించారు. ఈకార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులు దివ్యాంగుల గురించి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ఎం శ్రావణ్,ఎంపిపిఎస్ చేజర్ల మెయిన్ పాఠశాల హెడ్మాష్టర్ టి .మోహన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిఫల్ కె.లక్ష్మీ జ్ఞానేశ్వరీ అధ్యాపకులు షేక్.సంధానిబాషా,పి.హెచ్సి వైద్యాధికారి మెహతాబ్, ఐ ఆర్పీలు,షేక్ మస్తాన్‌వలి,సిహెచ్ సునీత, ఐఈడిఎస్ షేక్ అన్సర్‌బాషా దివ్యాంగులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇందుకూరుపేట మండల సర్వసభ్య సమావేశం




**ఇందుకూరుపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంధళ్ళ శంకరయ్య అధ్యక్షతన ఎంపీడీవో నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఆయా శాఖల అధికారులు తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తు_న్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేంద్రబాబు మాట్లాడుతూ అధికారులు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహారించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కైలాసం లావణ్యారెడ్డి, తహసీల్దార్ మురళి, వివిధ శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



**నెల్లూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త-వైద్యం :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగానే నేడు బడుగు బలహీన వర్గాల వారు గౌరవంగా జీవిస్తూ సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. ఆయన బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలు మరులేనివని అందుచేతనే నేడు దేశ వ్యాప్తంగా అటువంటి మహనీయుని స్మరించుకుంటున్నామని తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధన కోసం భారతదేశ అభ్యున్నతి కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతంగి కృష్ణా, మీదూరి ప్రశాంత్, అరవ కిషోర్, జగన్, నన్నెసాహెబ్, ప్రమీల, సూరాబత్తిన రవీంద్ర, ఉయ్యాల రవీంద్ర, రసూల్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ద్రోహం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**నెల్లూరు రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వరుస తుఫాన్లు, వరదలతో తీవ్రమైన నష్టాలు ఎదుర్కొంటున్న రైతులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ మొంథా తుఫాన్ నష్టానికి ఇప్పటి వరకు ప్రభుత్వం సరిగ్గా స్పందించలేదని, ఇన్‌పుట్ సబ్సిడి కూడా ప్రకటించకపోవడం రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురి చేస్తోందని విమర్శించారు. జిల్లాలో వరి నాట్లు పూర్తిగా నష్టపోయినా అధికారులు గ్రామాల్లో కనిపించకపోవడం, రైతుల జీవనాధారంపై ప్రభుత్వానికి కనీసం చెమటోడ్చని ధోరణి కనిపిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైఎస్సార్‌సీపీ హయాంలో ఇలాంటి సమయంలో తక్షణ చర్యలు చేపట్టి రైతులకు అండగా నిలిచామని గుర్తు చేశారు. ఫ్లడ్ డ్యామేజీల పేరుతో అధికార పార్టీ నేతలు యధేచ్చగా దోపిడి చేస్తుండగా, విజిలెన్స్ విభాగం నేతల ఆదేశాలను మాత్రమే అమలు చేసే కార్యాలయంగా మారిందని, జిల్లా విజిలెన్స్ అధికారుల కాల్ లిస్టుల బయటపడితే అసలు అవినీతి వెలుగు చూస్తుందని తీవ్ర ఆరోపణలు చేశారు. తుఫాన్ సాయం కేటాయింపుల్లో భారీ అవకతవకలు జరిగినట్లు ఆరోపిస్తూ వాటిపై సీబీఐ విచారణకు టీడీపీ సిద్ధమా అని సవాల్ విసిరారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతు సమస్యలపై పూర్తిగా విఫలమయ్యారని, చర్చకు రావడానికి కూడా భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమంపై వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన పనులు, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై ఏ వేదిక ఉన్నా బహిరంగ చర్చకు సిద్ధమని కాకాణి ప్రకటించారు. రైతులను ఆదుకోవాల్సిన సమయంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు దొంగ బిల్లులకు మాత్రమే ఆసక్తి చూపుతున్నారని, ఇది సీఎం చంద్రబాబు చెప్పే సంక్షోభంలో అవకాశాలు ఎతుక్కోవాలి అన్న మాటల అమలే అని విమర్శించారు. రైతులకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసిందని కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## ప్రకృతి వైపరీత్యాల బాదితులకు అండగా రెడ్‌క్రాస్



**కావలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** అనుకోని విపత్తులు, ప్రకృతి వైఫరీత్యాల బాధితులకు రెడ్‌క్రాస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్ తెలిపారు. బుడంగుంట దళిత కాలనీ మాతమ్మగుడి వీదికి చెందిన కేశరావు, సుగుణమ్మ, పూరిల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధం కావడం జరిగింది. శనివారం రెడ్‌క్రాస్ సభ్యులు ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. తక్షణ సాయంగా నూతన దస్తుల కిట్ వంటపాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులతో వాలీబాల్ ఆడి ఉత్సాహాన్నింపిన ఎమ్మెల్యే



**ఉదయగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామంలో గ్రామ కమిటీల ఏర్పాటుకు విచ్చేసిన సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేస్ కి స్థానిక నాయకులు ఆ గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న జిల్లా ఉన్నత పాఠశాల విషయాన్ని గుర్తు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్వయంగా పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. పనులు ఎందుకు నిలిచిపోయాయో సంబంధిత విభాగాధికారులతో మాట్లాడి తెలుసుకుని, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. పాఠశాల భవనం పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పిస్తామని హామీ కూడా ఇచ్చారు. అదే సమయంలో ఎమ్మెల్యే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడుతూ వారికి ఆనందం, ఉత్సాహం కలిగించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి ప్రతిభను ప్రశంసించిన ఆయన ,ఆ ఆటలు శారీరక ఉల్లాసాన్ని మాత్రమే కాకుండా మనసుకు చురుకుదనం ఏకాగ్రత, జట్టుగా పని చేసే సామర్థ్యాన్ని కూడా పెంచుతాయని వివరించారు. తరువాత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే చదువే ప్రతి మనిషికి వెలకట్టలేని ఆస్తి, విద్యార్థులందరూ కష్టపడి చదువును పొందిలేనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అని ప్రేరణనిచ్చారు. చదువుతో పాటు ఆటల్లోనూ ప్రావీణ్యం సాధించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు కూడా ఏ రంగంలోనైనా రాణించగల సామర్థ్యం ఉందని గుర్తు చేశారు.

## పీడిత ప్రజల పక్షపాతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్



**కావలి,డిసెంబర్ 6 ప్రభాతవార్త :** పీడిత ప్రజల పక్షపాతి డాక్టర్ అంబేద్కుదర్ అని జిల్లా అట్రాసి మానిటరింగ్ కమిటీ సభ్యులు ఐ.సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డిలు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక అంబేద్కర్ పార్కులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ సిద్దాంతాలన, ఆశయాలను ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కొనసాగించాలని కోరారు. ఆయన సిద్దాంతాలపై అవగాహన పెంచుకొని ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలని కోరారు.

## షేక్ కుబ్రాబీ మృతి కేసులో అనుమానాలు



**ఉదయగిరి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని దేవలాలగడ్డ వీధికి చెందిన షేక్ కుబ్రాబీ బుధవారం నాడు ఉరి వేసుకుని మృతి చెందిన విషాధకర సంఘటన అందరికి విధితమే. ఈ ఘటనపై గ్రామంలోని స్థానిక నాయకులు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కి సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే వ్యక్తిగతంగా ఆమె అంతిమ యాత్రకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతిరాలి తల్లిదండ్రులు, బంధువులు షేక్ కుబ్రాబీ మరణంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ అసలు నిజాలు వెలుగు చూడాలి, తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేని వేడుకున్నారు. కుటుంబ సభ్యుల విన్నపాన్ని ఓర్పుతో విన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ కేసును పోలీసు అధికారి ద్వారా సమగ్రంగా దర్యాప్తు చేయించి, ఎలాంటి అన్యాయం జరగకుండా పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి పట్టణశాఖ



**కావలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ ఒకటవ పట్టణ మంద కిరణ్‌కుమార్ అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ చేసిన దిశా నిర్దేశం భవిష్యత్తు భారతాన్ని పరిచయం చేసేలా వారు చూసిన మార్గం సదా ఆచరణీయం అని తెలిపారు. బిజెపి ప్రభుత్వంలో వికసిత్ భారత్‌వైపు అడుగులు వేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. మాజీ ప్రధాని అటల్‌బీహార్ వాజ్‌పాయి చొరవతో పార్లమెంటు సెంటర్ హాల్‌లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్, అంచిపాక కమల, జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నిగంటి సీనయ్య, జిల్లా ప్రదాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, జిల్లా కోశాధికారి సివిసి సత్యం, కావలి రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు పాతపాటి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలతో సమావేశం ఏర్పాటు



**కొడవలూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల బిఎల్ఓలతో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ సమావేశం తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డి ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 40ఏళ్ళుగా ఓటర్లు ఏ పోలింగ్ స్టేషన్‌లో ఉన్నారో ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తప్పిదాలను సరిచేయాలంటే 2001 ఓటర్ల లిస్టు ప్రస్తుతం 2025లిస్టును చూసి అందరిని మ్యాప్ చేయాలని సూచించారు. ప్యామిలో ఎవరెవరు వస్తారో మ్యాప్ చేయాలని సూచించారు. కొంతమంది బిఎల్ఓలు తక్కువవాతం చేసిన వారు ఎక్కువగా పెంపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్‌సారంగిపాణి, ఏఎస్ఓ గాయత్రి, జూనియర్ అసిస్టెంట్ అశ్విని పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**మర్రిపాడు ,డిసెంబరు6ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 350మంది విద్యార్థులకు సాహో ఫౌండేషన్ సహకారంతో ఇంగ్లీష్ విషయ నిపుణుడు ఉమామ హేశ్వరరావుచే విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొంది ంచబడిన ఇంగ్లీష్ మెటీరియల్ ను మండల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిష్‌బిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయి అని, అత్యుత్తమ మార్కుల సాధనకోసం విద్యార్థులు కష్టతరంగా భావించే ఇంగ్లీష్ విషయానికి సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొందించి మండలంలోనివిద్యార్థులందరికీ అందించారని, విద్యార్థులు ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. మండల విద్యాశాఖాధికారి-1 తిరుపతయ్య మాట్లాడుతూ మండలంలో విద్యా సంబంధిత కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ-2 ధనలక్ష్మి, కదిరినాయుడుపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, సట్టఈ మెటీరియల్ రూపకర్త ఉమామహేశ్వరరావు, రీసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్, మండలంలోని అనినన పాఠశాలల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోవూరు తాలూకా ఎన్జీవోయూనిట్ కార్యవర్గం



**కోవూరుడిసెంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరు తాలూకా ఎన్జీవో నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు నూతన అధ్యక్షులుగా యు కోటేష్ అసోసియేట్ అధ్యక్షులుగా జి. సుబ్ర హ్మణ్ యం ఉపాధ్యక్షులుగా జి బాలచంద్రబాబు జి ప్రభావ తమ్మ ఐ జగదీష్ ఎస్.కె నిజాముద్దీన్ కే కృష్ణమ్మ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డి రవిచంద్ర కార్యదర్శిగా డి కృష్ణంరాజు సంయుక్త కార్యదర్శులుగా ఎం బాలకృష్ణ కె సందీప్ కుమార్ .మేరీ సుప్రజ. ఎన్ వినోద్ కుమార్. ఎన్ చామంతి కోశాధికారిగా డి సురేష్ డీఈసీ సభ్యులుగా ఈ మహేశ్వరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు నూతనంగా ఎంపికైన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించి పూలమాల శాలువతో సత్కరించి సన్మానం చేశారు .

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కోవూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరులో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ పూర్తి పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతా యన్నారు అటువంటి మహానీయుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు పండ్లు, పాలు పంపిణీ చేశారు నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు



**కోవూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని అటు వంటి మహనీయుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు పార్టీ కార్యాలయంలో శనివారం ఆ మహనీయుని 69వ వర్ధంతి వేడుకలు సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలజేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ లభించిం దన్నారు అంబేద్కర్ ఆశయాలను మొట్టమొదటిగా అమలు అమలు చేసిన మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఏ నన్నారు డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంలో న్యాయవ్యవస్థకు సముచితస్థానం కల్పించడం వలన కొందరికైనా న్యాయం జరుగుతుందన్నారు టిడిపి నేతలు మసూదన్ రావు సత్యనారాయణ రెడ్డి విజయ్ రోశయ్య నరసింహారావు వెంకటేశ్వర్లు కిరణ్ మురళి పెద్ద సంఖ్యలో నేతలు కార్యకర్తలు ఉన్నారు

## గ్రంథాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**రాపూరు,డిసెంబరు06ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధం తిని రాపూరులోని ప్రభుత్వ గ్రంధాలయంలో ఘ నంగా నిర్వహించారు. గ్రంధాల యాధికారి అంజయ్య అంబేద్కర్ చిత్రపతానికి పూల మాల వేసి నివాళుర్పించారు.మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్దదైన రాజ్యాం గాన్ని రచించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలోని అట్టడుగు వర్గాలకు అనేక హక్కులు, అధికారులు రిజర్వేషనల ద్వారా కల్పించారని తెలిపారు. బిజెపిమండలఆధ్యక్షుడు దూడలపెంచలయ్య, నాయకులు సామర్లజయసింహా,పెంచలయ్య తదితరులున్నారు.

## ఇండో ఎంఐఎం ప్రాంగణ ఎంపికల్లో గీతాంజలి బీటెక్ విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లోని బీటెక్ విద్యార్థులు తమిళనాడు రాష్ట్రంలోని శ్రీ పెరంబు చెందిన ఇండో ఎంఐఎం సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 64 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ ప్రదర్శించి ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ శ్రీ ఎన్ సుధాకర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీ డాక్టర్ జి సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కోర్ రంగం లో ఉద్యోగాలకు ఎంపిక కావడం తమకు ఎంతో గర్వకారణం అని తమ కళాశాల కేవలం సాంకేతిక విద్యాబోధన మాత్రమే కాక విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో అవిశ్రాంత కృషి చేస్తుందని తెలియజేశారు డిప్లమా ప్లేస్మెంట్ అధికారి శ్రీ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికలు క్లిష్టం గా జరుగుతున్న సమయంలో తమ కళాశాల బీటెక్ విద్యార్థులు 64 మంది కోర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం సంతోషించదగిన విషయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రావణ్ కుమార్ గారు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎం మహేంద్ర బాబు గారు అడ్మిషన్స్ డీన్ శ్రీ డాక్టర్ టి ఎస్ వి ఎల్ ఎన్ కుమార్ గారు ఇతర డీన్ లు విభాగాధిపతులు ప్లేస్మెంట్ కోఆర్డినేటర్స్ బృందం పాల్గొని ఎంపికైన విద్యార్థులు అభినందించారు

## కోవూరు తాలూకా ఎన్జీవో యూనిట్ ఏకగ్రీవం అధ్యక్షులుగా కోటేష్



**కోవూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరు తాలూకా ఎన్జీవో ఎన్నికలు శనివారం స్థానిక ఎన్జీవో భవనంలో నిర్మించారు. ఎన్నికల అధికారిగా పి రామిరెడ్డి వ్యవహరించారు. తాలూకా యూనిట్ అధ్యక్షులుగా యు కోటేశ్ ఒక్కరే నామినేషన్ వేయడంతో ప్యానల్ మొత్తం ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు సహాయ ఎన్నికల అధికారిగా మురళి జిల్లా పరిశీలకులుగా సతీష్ లు వ్యవహరించారు. ఈ ఈ ఎన్నికల్లో నాలుగు మండలాలకు సంబంధించిన ఉద్యోగులు పాల్గొన్నారు ఏకగ్రీవంగా ఎన్నికైన కోవూరు తాలూకా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు బందారుపల్లి వెంకటేశ్వర్లు జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ కార్యదర్శి జి రామకృష్ణ లు ప్రత్యేకంగా అభినందించారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఉద్యోగుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు

## విఎస్‌యు స్థాయి అథ్లెటిక్ మీట్ పోటీలు ప్రారంభం



**కావలి,డిసెంబర్ 6 ప్రభాతవార్త :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్థాయి అథ్లెటిక్ మీట్ పోటీలు శనివారం జవహర్‌భారతి డిగ్రీ కళాశాల డాక్టర్ డిఆర్.క్రీడా ప్రాంగణంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యంనాయుడు అధ్యక్షత వహించి ప్రసంగించారు. తొలినుండి జవహర్‌భారతి కళాశాల క్రీడలకు అటపట్టు అని క్రీడల్లో గెలుపు ఓటములు రెంటినీ స్వీకరించి క్రీడాకారులు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ సిహెచ్ వెంకట్రాయులు మాట్లాడుతూ జట్టులో నిబంధనలకు లోబడి, గెలుపుకోసం పోరాడే నైపుణ్యాలని, పోరాటపటిమని క్రీడలలో పాల్గొనడం అలవర్చుకోవాలన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ కళాశాలలు నుంచి విచ్చేసిన క్రీడాకారులందరూ తాము ఎంపిక చేసుకొన్న పోటీలలో ఆసక్తిగా, ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ప్రవీన్ కుమార్‌రెడ్డి, డిగ్రీ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ అమ్మాజీ, వివిధ డిగ్రీ కళాశాలల వ్యాయామ అద్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నృసింహుని నిత్యాన్న ప్రసాదానికి రూ.2 లక్షల విరాళం



**పెంచలకోన(రాపూరు),డిసెంబరు06ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని నిత్యాన్నదాన ప్రసాదానికి శనివారం దాతలు రూ.2 లక్షల విరాళం ఆందజేశారు. నెల్లూరుకు జెడ్‌పి కాలనీకి చెందిన కీ.శే.మలిశెట్టి కాంతమ్మ, మరియు కీ.శే. మలిశెట్టి శ్రీలతల జ్ఞాపకార్థం మలిశెట్టి పాపయ్య అనే భక్తుడు ఈ విరాళాన్ని అందజేశారు. కోనకు వచ్చిన ఆయన ముందుగా శ్రీ పెనుశిల లక్ష్మీనృ సింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉప కమీషనర్ కార్యలయంలో ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డిని కలసి ఈ విరాళం మొత్తానికి సంబందించిన మొత్తాన్ని అందజేశారు. స్వామి వారి అన్న ప్రసాదానికి విరాళం ఆందజేసిన దాతలకు డిసి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి స్వామి వారి చిత్రపతాన్ని, తీర్థప్రసాదాలను, స్వామి వారి శేషవస్త్రాన్ని ఆందజేశారు. ఈయన వెంట ఎఇ వినోద్ తదితరులున్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రీ పంపిణీ



**రాపూరు,డిసెంబరు 6ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకోని భారతియ జనతా పార్టీ మండల ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య ఆధ్వర్యంలో రాపూరులోని ఆగర్తకట్టలోని పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి శనివారం పంపిణీ చేశారు. పాఠశాల లోని విద్యార్థులకు అవసరమైన పలకలు, నోటు పుస్తకాలను ఆయన పార్టీ నాయకులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు భారత రాజ్యాంగాన్ని రూపోందించడంలో అంబేద్కర్ చేసిన కృషిని తెలియ చేప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు టి.వెంకటరత్నం నాయుడు, యం. శివప్రసాద్, యం. ఆదిరెడ్డి, టి. జనార్ధన్, వై.ప్రదీప్ రెడ్డి, వి. దయాకర్, వి. పెంచలయ్య తదితరులున్నారు.

## డిప్యూటీ యంపీడీఓ(జి.ఎస్.డబ్ల్యూ.ఎస్)గా కె.శ్రీనివాస రావు



**రాపూరు,డిసెంబరు06ప్రభాతవార్త :** రాపూరు మండల డిప్యూటీ యంపీడీఓ(గ్రామ, వార్డు సచివాలయాలు)గా కె. శ్రీనివాస రావు శనివారం భాద్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా నాయుడుపేట యంపీడీఓ కార్యలయంలో సినియర్ సహాయకునిగా వున్న ఈయన పదోన్నతిపై రాపూరుకు డిప్యూటీ యంపీడీఓగా నియమితులైనారు. దీంతో ఆయన కార్యలయంలో భాద్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా యంపీడీఓ మారెళ్ళ భవానిని కలిసారు. ప్రభుత్వం తనకు అప్పుచేప్పిన భాధ్యతలను సమర్ధవంతంగా పనిచేసి గ్రామ సచివాలయాలలో ప్రజలకు సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్, స్వాడా భవన్‌లలో ఎలక్యూషన్, క్విజ్ పోటీలు



**నెల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త -వైద్యం :** దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీలోతేటి శివశంకర్ ఆదేశాలు, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం సూచనల మేరకు ఎన్జీ కన్సర్వేషన్ వీక్ డిసెంబర్ 14 నుంచి 20 వరకు జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్ డివిజన్ పరిధిలోని పొదలకూరు రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్, స్వాడా భవన్‌లలో ఎలక్యూషన్, క్విజ్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గర్ల్స్ హైస్కూల్, డీసీఆర్ బాయ్స్ హైస్కూల్, ఈఎస్ఆర్ఎం హైస్కూల్ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల ఫలితాలు ఇలా ఉన్నాయి. ఎలక్యూషన్ క్విజ్ - రెండువిభాగాలలో డీసీఆర్ బాయ్స్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. ఎలక్యూషన్ విభాగం- ఎలకూయషన్‌లో జిల్లా పరిషత్ హైస్కూల్, బుజబుజ నెల్లూరు గెలుపొందగా, క్విజ్‌లో జిల్లా పరిషత్ హైస్కూల్, వరికొండ విద్యార్థులు విజేతలయ్యారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు శ్రీధర్, లక్ష్మీ నారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు అశోక్, ప్రభాకర్, రాము, అసిస్టెంట్ ఇంజనీర్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ కళాశాల తొలి స్నాతకోత్సవ కార్యక్రమం

**కావలి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీలో తొలి ఫిజియోథెరపీ స్నాతకోత్సవం, వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తొలి బ్యాచ్ ఫిజియోథెరపీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. కావలిలో ఫిజియోథెరపీ కళాశాల స్థాపించి తొలి స్నాతకోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కావలిలో అత్యుత్తమ ఫిజియోథెరపీ విద్య అందిస్తున్న డాక్టర్ మాధవరెడ్డిని, అధ్యాపకులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆనంద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళులు



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** బుచ్చి రెడ్డిపాళెంలోని ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. హాస్పటల్ డైంక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి, డాక్టర్ పద్మజా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కోదండరామరెడ్డి మాట్లాడుతు ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. తరతరాలకు ఆయన ఆదర్శపురుషుడని అన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా బ్లాక్ మార్కెట్‌కి తరలకుండా జాగ్రత్తలు



**సంగం డిసెంబర్ 6 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ పంచాయితీలో గ్రామ ప్రధాన చైర్‌పర్సన్ అద్యక్షతన ధత్రిమాత బచావోనిగ్రాని సమితిని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సిఎస్ ఉదయ్‌కుమార్, విఎఎ సుజాత సభ్యులు క్రిష్ణయ్య, నవీన్ కుమార్, కిష్టమ్మలు గ్రామ పంచాయి నందు అధిక మోతాదులో యూరియాను వాడకూడదని ఇతర జిల్లాలకు యూరియా తరలిపోకుండా చూడడం గురించి, బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చూడడం గురించి చర్చించారు.

## టిడిపి పార్టీ పటిష్టతకు కృషి చేస్తా



**సీతారామపురం డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ఆత్మకూరు ఎఎంసి చైర్మన్ సీతారామపురం మండల టిడిపి పరిశీలకులు జనార్ద న్‌నాయుడ్ని సీతారామపురంలోని దేవమ్మ చెరువు వెళ్ళే ఆర్చి వద్ద మండల టిడిపి నాయకులు స్వాగతం పలికారు. దేవమ్మ చెరువు పంచాయితీలోని టిడిపినాయకులు కార్యకర్తలు కమీటి సభ్యులతో పార్టీ పురోగతిపై చర్చించారు. సీతారామపురం మండలంలో గత ఎన్నిక లలో టిడిపి బలహీన ప్రదర్శన కనబరచిన బూతులలో పార్టీ ప్రతిష్టతపై చర్యలు జరిపి గ్రామస్దాయి నుండి టిడిపిని బలోపేతం చేయాలని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాను సారం సమావేశాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే ఎన్నికలలో సీతారామపురం మండలంలోని అన్ని బూత్‌లలో టిడిపి స్పష్ట మైన మెజార్టీని తీసుకొని వచ్చేలా ప్రణాళికలను రూపొందిస్తు చర్యలు చేపడుతు న్నామని అన్నారు. గ్రామస్థా యిలోని పార్టీ స్దితి గతులను పరిశీలించి నివేదికను తయారు చేసి పార్టీ నాయక త్వానికి అందచేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు. మండల టిడిపి యువనా యకులు ఎడమ ప్రవీణ్, సింగాల నాగేష్‌యాదవ్, నెమళ్ళ దిన్నె సర్పంచ్ తోకల రామ చంద్రయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణి



**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం కోదండరామపురం అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు ఆల్ ఇండియా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు విద్యాసామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిన్నారులకు విద్యాసామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. అంగన్ వాడీ సెంటర్‌కి ఏదైనా అవసరం ఉంటే తమ వంతు సహాయం అందజేస్తేమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది తదితరులున్నారు. జొన్నవాడ రోడ్డు సెంటర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈకార్యక్రమంలోఆల్ ఇండియా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు, దళినాయకులు భీమతాటి వెంకటరమణయ్య, బట్టా విల్సన్, పలువురు దళితనాయకులు పాల్గొన్నారు.

## వెంగారెడ్డిపాళెంలో ఉపాధీహామి పథకం గ్రామసభ






**సంగం డిసెంబర్ 6 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ పంచాయితీలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి అద్యక్షతన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధీహామి పథకం సోషల్ ఆడిట్ గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన 76 పనులకు గాను 17 లక్షల 176 రూపాయాలు కూలీలకు ఖర్చు అయినట్లుగా తెలపడం జరిగింది. అలాగే పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్‌కి సంబందించిన రోడ్లు కొలతలు, హౌసింగ్ యొక్క 90 మాండేస్‌ల గురించి గ్రామ సభ నందు డిఆర్పి చదివి వినిపించడం జరిగింది. ఈగ్రామసభకు పిఎస్ ఉదయ్‌కుమార్, విఎఎ సుజాత, డిఆర్‌పి పెంచల ప్రసాద్, ఈసి రవికుమార్, టిఏ కృష్ణారావు, ఎఫ్ఎ నరేష్, ఉపాధీ హామి శ్రామికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన నేతలు



**నెల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త -వైద్యం :** మంగళగిరిలోనే తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శాసన మండలి సభ్యులు బీటి నాయుడు, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డి, నీరుచెట్టు, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ విభాగం సభ్యులు తదితరులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించిన శాసనమండలి సభ్యులు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**వింజమూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను వింజమూఉలో బంగ్లా సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏడీపీఎస్ ఎంఆర్పీఎస్ విసికేల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ మహాపరి నిర్మాణం చెందిన సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మాశిలామణి విచ్చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి స్మరించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త పెద్ద పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్ఞానజ్యోతి వెలిగించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని నిర్వహించుకోవడం ఆయన చేసిన సేవలను స్మరించుకోవడమేనన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సన్మార్గంలో నడవాలని అన్నారు. ఆధునిక భారతదేశ చరిత్రలో అంబేద్కర్‌కు అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. దేశంలోని 90శాతం అణగారిన వర్గాల ప్రజల మెదడులకు బానిస సంకెళ్లు వేసి తరతరాలుగా వారితో అగ్రవర్ణాల వారు వెట్టి చాకిరి చేయించుకున్నారు. స్వాతంత్ర్య అనంతరం అలాంటి పరిస్థితులను రూపుమాపి దేశ సామాజిక ఆర్థిక సాంస్కృతిక పరిస్థితులను సరి సమానం చేసేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. భారత రాజ్యాంగం అనే గ్రంధాలన్ని రచించిన ఒక విశిష్ట సంస్కర్తగా నేటి పాలకులు అంబేద్కర్‌ను పరిమితం చేశారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీపీఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు చెన్నయ్య, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ విసికే రాష్ట్ర కార్యదర్శి వాగాల పెంచలయ్య, దళిత నాయకులు పి.చెన్నయ్య, సాదం శ్రీనివాసరావు, ఆరికొండ సురేష్, షోకా రమేషన, శ్రీరామ్ శ్రీనివాసులు, పెద్దేటి చెన్నయ్య, నరసింహారావు, పి.నారాయణరావు, జి.ఆనంద్, మల్లెల తిరుమలేష్, చంచల రాకేష్, నాగరాజు, వెంగళరావు, తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



**బిట్రగుంట డిసెంబర్ 6 ప్రభాతవార్త :** బోగోలు మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరగని పోరాటం చేశారని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ పరిశీలకురాలు లీలావతిని సన్మానించిన మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ



**ముత్తుకూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మండలంలోని పార్టీ కార్యాలయానికి క్లస్టర్ల సమావేశానికి విచ్చేసిన పార్టీ పరిశీలకురాలు లీలావతిని మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మొదటి సారి క్లస్టర్ల సమావేశానికి విచ్చేసిన పోలింగ్ బూతుల పరిశీలకురాలు గుండాల లీలావతికి ఘనంగా స్వాగతం పలికా రు. క్లస్టర్లు, నాయకుల సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని మండల తెలుగు యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కోసం ప్రాణం అర్పించిన ఐ పోలయ్య నాయుడు

**- 200 ఏళ్ల పురాతన ఆలయం త్యాగానికి నిదర్శనం**

**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మండలంలోని ఈదూరు, కోడూరు గ్రామాల చెరువు వెనుక ఉన్న చారిత్రక ఘటనను పెద్దలు ఇప్పటికీ చెబుతూనే ఉన్నారు. అల్లూరు సీతారామరాజు కాలంలో గ్రామ పెద్దగా ఉన్న ఐ పోలయ్య నాయుడు పేదలను ఆదుకుంటూ గుర్రంపై గ్రామాన్ని పరిరక్షించేవారని వృద్ధులు గుర్తుచేశారు. భారీ గాలి-వానలతో చెరువు కట్టకు గండి పడటంతో ఊరంతా ప్రమాదంలో పడింది. గ్రామస్తులు గండిని పూడ్చేందుకు విఫలమవుతుండగా పోలయ్య నాయుడు స్వయంగా గుర్రంతో గండిలోకి దూకారు. వెంటనే ఆ ప్రవాహం ఆగి గండి పూడిపోయిందని పెద్దలు చెబుతున్నారు. ఆ తర్వాత పోలయ్య నాయుడు కనిపించలేదని పురాణం. అయన త్యాగాన్ని స్మరించేందుకు చెరువు కట్టపై 200 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయం ఇప్పటికీ ఉంది. స్థానికులు ఈ కథనాన్ని తరతరాలకు పంచుకుంటున్నారు. ఇక్కడ రైతులు ప్రతి ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## రైతులకు ఉచిత వరి విత్తనాలు ఇవ్వాలి



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** దిత్వా తుఫాన్ కారణంగా తీవ్ర నష్టాలు ఎదుర్కొన్న రైతులకు వరి విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. తోటపల్లి గూడూరు మండలంలో మునిగిపోయిన నారుమడులు, వరి నాట్లను సిపిఎం పార్టీ రైతు సంఘం మండల కార్యదర్శి చింతారావు సుబ్బయ్య, రైతు సంఘం అధ్యక్షుడు మోచర్ల రాధయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బండి చౌరీ, మారుబోయిన రాజా మాట్లాడుతూ దిత్వా తుఫాన్ కారణంగా జిల్లా అతలాకుతలం అయిందని. ఐదు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని అనేక గ్రామాలు తీవ్ర ప్రభావానికి గురయ్యాయి. మండలంలో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పంట పొలాలు సముద్రాన్ని తలపిస్తున్నాయి. నారుమడులు, వరి నాట్లకు భారీ నష్టం వాటిల్లింది. ఇంకా వందల ఎకరాలు మునకలోనే ఉన్నాయి అని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే మునక ప్రాంతాల్లో పర్యటించి, నష్టాలను అంచనా వేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఉచితంగా వరి విత్తనాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**సీతారామపురం డిసెంబర్ 6 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం స్దానిక మండల పరిషత్ కార్యాలయం నందు జరిగాయి. అంబ్కేర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడిఒ ఎం చంద్ర శేఖర్ మాట్లాడుతు అంబేద్కర్ ఆశయాలను మనమందరం పాటించాలని రాజ్యాంగం పట్ల గౌరవం వుంచాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ని ప్రపంచ మేధావిగా గుర్తించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను రాజ్యాంగ విలువల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పిడుగు రవీంద్ర, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన




**నెల్లూరు సిటీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** బాల్య వివాహ ముక్త భారత్ - 100 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా నెల్లూరులోని దర్గామిట్ట జడ్పీ గర్ల్స్ హై స్కూల్‌లో బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, నెల్లూరు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే జిల్లా బాలల సంరక్షణ విభాగం సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల కారణాలు, బాల్య వివాహాలు బాలికలపై చూపే ప్రభావాలు, బాలికల హక్కులు, రక్షణ చట్టాలు, సమాజంలో బాలికలు ఎదుర్కొనే సమస్యలు. బాలికలు సంబంధించిన చట్టాల పైన అవగాహన గురించి, ఏదైనా సమస్య వస్తే బాలికలు 112 గాని 1098 నెంబర్‌కు గాని ఫిర్యాదు చేసిన వెంటనే వారికి రక్షణగా పోలీసు వారు, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఉంటుందని తెలియజేశారు. ఈ అంశాలపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఏఎస్ఐ శ్రీహరి విద్యార్థులకు విశదీకరించారు. అదేవిధంగా, జిల్లా బాలల సంరక్షణ విభాగం నుండి సుమలత పాల్గొని బాల్య వివాహాలను నిర్మూలించేందుకు విద్యార్థుల నుండి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఏఎస్ఐ సతీష్ బాబు, పిసి రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ చట్టం ప్రకారం పెంచలయ్య కుటుంబానికి వెంటనే ప్రభుత్వ ఉద్యోగం, పరిహారం, ఇంటి స్థలం, పొలం ఇవ్వాలి



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** గంజాయి స్మగ్లర్ల ముఠా దాష్టీకానికి బలైన దళిత యువ నాయకులు డ్రగ్స్ నియంత్రణ పోరాట యోధుడు, మార్గదర్శి కే. పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వము ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ద్వారా వెంటనే ఆదుకోవాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. శనివారం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ సమీపంలోని ఆర్డిటి కాలనీలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కే. పెంచలయ్య కుటుంబాన్ని జిల్లా కన్వీనర్ కే.సి పెంచలయ్య కో కన్వీనర్లు కుడుముల సుబ్బారావు, కొప్పాల రఘు వారి బృందంతో కలిసి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్య వేదిక నేతలు మాట్లాడుతూ దళితుడైన కే. పెంచలయ్య హత్యను తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముద్దాయిలకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా మిగిలిన ముద్దాయిలను కూడా పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని తెలిపారు. గంజాయిమోకల దాష్టీకానికి బలైన దళితుడు కే. పెంచలయ్య కేసు విషయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఆల్టర్ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీకి, పోలిస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిధిలో వచ్చే కాంపెన్సేషన్ 8 లక్షల 20 వేల రూపాయలు, పెంచలయ్య భార్యకి ప్రభుత్వ ఉద్యోగం, 3 ఎకరాలు అగ్రికల్చర్ ల్యాండ్, హౌస్ సైట్, 5000 పెన్షన్, పిల్లలు విద్యావంతులయ్యేంత వరకు ప్రభుత్వం పూర్తి బాధిత చేపట్టాలని కోరారు.
అదే విధంగా అన్ని విధాలుగా దళిత యువ నాయకులు కే. పెంచలయ్య కుటుంబానికి అండగా నిలుస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేకి, సిపిఎం, సిపిఐ పార్టీ నేతలకు, ప్రజాసంఘాల నాయకులకు జిల్లా ప్రజా సంఘాల ఐక్య వేదిక తరపున నుంచి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు చంపేటి ఉష, శేషం సుదర్శన్, మానికల మురళి, ఇందిరమ్మ, ఎల్లంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



**ముత్తుకూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ పరిశీలకురాలు గుండాల లీలావతి దిశానిర్దేశం చేసారు. శనివారం మండలంలోని పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ స్థాయి క్లస్టర్లకు, టిడిపి నాయకులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పంచాయితీలను టిడిపి కైవసం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల అమలు పై ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరంలో అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సిను తీసుకొని వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. క్లస్టర్లు, బూత్ స్థాయి సమన్వయంతో నాయకులను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. రెండు బూతులు వెనకబడి ఉన్నాయని ఆ రెండిటిని ముందుకు తీసుకోవాలో బాధ్యత మనమీద ఉంది అన్నారు. నారా లోకేష్ ఐటీ శాఖ మంత్రి విద్యా వ్యవస్థకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఎక్కలేను విధంగా పేరెంట్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి పిల్లల చదువులు విషయం పైన తల్లిదండ్రులకు తెలియజేసే మీటింగ్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులన్నీ వైసిపి ఐఎంఓ జరిగాయని అనే ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని పార్టీకి విధేయతగా పనిచేసిన వారికి సమస్త స్థానాన్ని ముఖ్యమంత్రి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు రాగల శివకృష్ణ, ఐటి విభాగ నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షులు పలమూరు రామ్మోహన్ రెడ్డి, స్వచ్ఛభారత్ డైరెక్టర్ కల్పనా రెడ్డి, తిన్నెలపూడి సిద్దయ్య, దండు శ్రీనివాసులు, కాంతారావు, ఈశ్వరయ్య, వావిల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో నీటి మునిగిన పంటను పరిశీలించిన అధికారులు



**పొదలకూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలో మహమ్మదపురం, తాటిపర్తి, నల్లబాలెం, పొదలకూరు ఇటీవల దిత్వా తుపాను వల్ల దెబ్బతిన్న నారుమడులు, నాటిన వరి పంటను, జొన్న పంటను నెల్లూరు జిల్లా కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త లలిత శివ జ్యోతి పరిశీలిచారు. నారుమడులలో నిల్వ ఉన్న నీటిని ముందుగా బయటకు పంపివేసి, తరువాత ఎకరా నారుమడి 1 కేజీ యూరియా, 1 కేజీ పోటాష్‌ను బస్టర్ డోస్‌గా ఇవ్వవలెను ఇలా ఇవ్వటం వలన నారు త్వరగా పెరుగుటకు వీలు అవ్వుతున్నది. అదేవిదంగా నాటిన వరి పొలంలో నీటి నిల్వను తగ్గించి ఎకరా వరి పంటకు 20 కేజీల యూరియా మరియు 20 కేజీల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను బస్టర్ డోస్‌గా వేసుకోవాలి, అలాగే కర్బండిజం 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాటం వలన ఆకు మచ్చ నివారించొచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్, పొదలకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త వి. సురేఖ, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రామ మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి బి.రాజ మోహన్ రెడ్డి, ఏడుకొండలు నాయక్, విఎఎ గోవర్దన్, సురేంద్ర, ఇంద్రజ రైతులు తురక బాలయ్య, రమణయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరుకూరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో డాక్టర్ ఖాదర్ వల్లి తనిఖీ

**- ప్రజల్లో కుష్ఠు, ఎయిడ్స్, టీబీపై అవగాహన**



**తోటపల్లి గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త :** మండలంలోని నరుకూరు గ్రామంలో శనివారం జిల్లాకు చెందిన కుష్ఠు వ్యాధి, ఎయిడ్స్, టీబీ వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వల్లి సార్ నరుకూరు ఆయుష్మాన్ ఆరోగ్యమందిరంను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా నరుకూరు పరిధిలో ఉన్న ఇంద్రమ్మ కాలనీ, జానవారిపాలెంలో ఎన్‌సీడి సీడి 4.0 సర్వేను పరిశీలించడం జరిగింది. అదనంగా, స్థానికంగా అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, ఆకలి తగ్గడం, సాయంత్రం జ్వరంతో బాధపడుతున్నవారు తప్పనిసరిగా కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే కుష్ఠు వ్యాధి, ఎయిడ్స్, టీబీపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం సమన్వయకర్త జి. విజయ్ కుమార్, నరుకూరు ఆరోగ్య సిబ్బంది సి హెచ్‌ఓ వి. లహరి, ఎఎన్ఎం డి. ప్రశాంతి, ఆశా కార్యకర్త కె. విజయలక్ష్మి పాల్గొన్నారు.

## సిఐటియు 18వ మహాసభల విజయవంతానికి మాస్ క్యాంపెయిన్

**- ఆశా వర్కర్స్, ఆటో కార్మిక నాయకుల పిలుపు**



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిల భారత 18వ మహాస భలను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు మండలం ముంగలదొరువు గ్రామంలో మాస్ క్యాంపెయిన్ నిర్వహించారు. మహాసభల విజయానికి తమవంతు సహకారం అందించాలని కోరుతూ గ్రామ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. మహాసభల లక్ష్యాలు, కార్మిక హక్కుల రక్షణ, సంఘటిత శక్తి ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. మధుసూదనమ్మ, ఆశా వర్కర్లు వజ్రమ్మ, విజయమ్మ, హేమ, కందిపాటి రమణమ్మ, అజ్మ సౌజన్య, మోచర్ల రాధయ్య, చింతా రామసుబ్బయ్య, జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 69 వవర్ధంతి వేడుకలు



**కలువాయి డిసెంబర్ 6 ప్రభాతవార్త :** బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం బస్టాండ్‌సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏడిపిఎస్ ఆద్వ ర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబే ద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి పౌరుడు పాటించాలని అంబేద్కర్ మార్గంలో బావిబా రత పౌరులు అందరు ముందడుగు వేయానలి ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిజమాల ప్రసాద్ అన్నారు. అదే విధంగా తిరుపతి వద్దు, నెల్లూరు ముద్దు - కలువాయి సేవ్ అనే నినాదాలతోఅంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. తిరుపతి జిల్లాలో కలువాయి కలపవద్దు అంటు ఈ సందర్భంగా ఏడిపిఎస్‌నాయకులు కలువాయిలో యువత ఆద్వర్యంలో జరుగుతున్న నినాదానికి మద్దతు పలికారు. ఈకార్యక్రమంలో కలువాయి మండల యువత, ఏడిపిఎస్‌నాయకులు నరసయ్య, తిరుమలయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంయుక్త నృత్య కళానిలయంకు పలు పురస్కారాలు



**కావలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** ఇంటర్‌నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్, జీవిఎస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో పేర్లు నమోదుతో పాటు నృత్య శిఖామణి అవార్డులు పొందడం అభినందనీయమని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. స్తానిక క్రిస్టియన్ పేటలోని సంయుక్త నృత్య కళానిలయంలోని చిన్నారులు నెల్లూరు నరుకూరులో సాంప్రదాయ కూచిపూడి కళాక్షేత్రం నాట్య గురువు జి.అనంద్ అట్టహా సంగా నిర్వహించిన రెండవ నృత్యోత్సవంలో పాల్గొని నృత్యప్రదర్శన చేసిన చిన్నారులు జి.శ్యాతిమోక్తిక సాయిశ్రీ, సుగాత్రిక సాయిశ్రీ, హన్విక, రుత్విక, తణన్య, రిషిక, నిహ్వాన్వి, ఉజ్వల, వైష్ణవి, మహితల పేర్లు ఇంటర్‌నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు, జీవిఎస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో నమోదు కావడంతో పాటు నృత్యశిఖామణి అవార్డులను, జ్ఞాపికలను పొందారు. సంయుక్త నృత్య కళానిలయం నాట్యగురువు లిఖిత పేరు ఇంటర్‌నేషనల్ వండర్ బుక్‌ఆఫ్ రికార్డ్స్, జీవిఎస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో నమోదు కావడంతో పాటు నాట్యలంకార శిరోభూషన్ అవార్డును అందుకోవడం జరిగింది. కమీషనర్ శ్రావన్‌కుమార్ మాట్లాడుతూ ఈ నృత్య కళా నిలయం నుంచి 11మంది చిన్నారులు ఇంటర్‌నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సులో పేర్లు నమోదు చేసుకోవడమే కాకుండా నృత్య శిఖామణి అవారుడలను పొందడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నాట్య నృత్యకళా నిలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమీషనర్ శ్రావన్‌కుమార్, సంయుక్త సేవాసంస్థ సభ్యులు డాక్టర్ వివి.సుబ్బారావు, డాకటర్ సిహెచ్ రవికాంత్, విశ్రాంత హెచ్‌ఎం.అజిత్‌బాబు, విశ్రాంత లెక్చరర్ ఎంవిఎన్.ప్రసాద్‌రావు, విశ్రాంత బిసి హాసల్టల్ వేల్ఫెర్ అఫీసర్ షేక్ ఖాదర్‌బాషా, ఉపాధ్యాయులు, నేలటూరి శివప్రసాద్‌రెడ్డి, పాముూరురాజ, నాట్యగురువు లిఖిత గంగపట్నం సురేంద్రపాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దాతృత్వంతో చెల్లాయపాళెం డ్రైన్ పూడికతీత





**బుచ్చి డిసెంబర్ 6 ప్రభాతవార్త** వందల ఎకరాలకు డ్రైన్‌గా ఉపయోగపడుతున్న చెల్లాయపాళెం డ్రైన్ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవతో పూడికతీస్తున్నట్లు మండల రైతు విభాగం అధ్య క్షులు పెనాక అమర్‌నాద్‌రెడ్డి తెలిపారు. సాల్మాన్‌పురం వద్ద రైతులతో కలిసి ప్రొక్లేన్‌కి టెంకాయకొట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి చెల్లాయపాళెం డ్రైన్ విషయం చెప్పగానే మర సటి రోజు ఉదయం కల్లా ప్రొక్లేన్ సాల్మాన్ పురం వద్దకు వచ్చేసిందని వారుతెలి పారు. చెల్లాయపాళెం డ్రైన్ పూడిక తీస్తే వందల ఎకరాలు ముఠికి నీరు వెళ్ళిపోతుందని అన్నారు. ఈనియోజకవర్గానికి వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఎమ్మెల్యేగా రావడం రైతులు చేసుకున్న అదృష్టం అని ఆయన కొనియాడారు. అనంతరం మండల తెలుగుయువత అధ్యక్షులు పప్పు చంద్రమౌళి మాట్లాడుతు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో మేము పనిచేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నామని అన్నారు, ఆమె తన సొంత డబ్బులతో అడిగిన వెంటనే రైతుల కు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని పొక్లేన్‌తో కాలువలు పూడిక తీయించడం అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయాలకు కృషి చేయాలి



**సంగం డిసెంబర్ 6 ప్రభాతవార్త** జనసేన పార్టీ సంగం మండలం సీనియర్ నాయకులు, నియోజకవర్గం చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సంగం మండలంలో ఘనంగా నిర్వహించారు. సంగం తహసిల్దారు కార్యాలయం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా భానుకిరణ్ మాట్లాడుతు అంబేద్కర్ ఆశయాలకు అందరు కృషి చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించ దగ్గ మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు చల్లాచంద్ర, జనసేన పార్టీ మండల కోశాధికారి ఘంటశాల తిరుమలేష్, సంగం మండలం చిరంజీవి యువత అధ్యక్షులు అత్తిపాటి కృష్ణమోహన్, జనసేన పార్టీ నాయకులు షేక్ అహ్మద్‌బాషా, జనసేన పార్టీ అన్నారెడ్డిపాళెం సీనియర్ నాయకులు దేగల నిరంజన్, సబ్బుభాను, మురళి, తలుపూరుపాడు జనసేనపార్టీ నాయకులు షేక్. మస్తాన్, గాంధీజనసంఘం జనసేన పార్టీ నాయకులు కృష్ణ, చైతన్య, శీను ఉడహౌస్‌పేట, సూర్య, దువ్వూరు జనసేన పార్టీ సీనియర్‌నాయకులు తోకల శ్రీదర్, దద్దోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## మేదరమెట్లపాలెం పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన : ఎమ్మెల్యే



**లింగసముద్రం, డిసెంబర్ 6, ప్రభాతవార్త** మండలంలోని మేదరమెట్లపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించబోయే పంచాయతీ కార్యాలయ భవనానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. 32 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధులతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు, అధికారులు ముందుగా ఘన స్వాగతం పలికారు. నాగేశ్వరరావు మొదటి ఇటుక పేర్చి, కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లె సీమల్లో అభివృద్ధి జోరుగా సాగుతుందని చెప్పారు. గత వైసీపీ హయాంలో గ్రామాల పరిస్థితి దారుణంగా ఉండేదని, కనీసం తట్ట మట్టి కూడా పోసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. వీధి లైట్లు మార్చడానికి కూడా డబ్బులు లేని విధంగా, పంచాయతీ ఖాతాలు నిధులన్నీ పక్కదారి మళ్లించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు విడుదల చేయగా, గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ 17 నెలల కాలంలో ప్రతి మండలంలో మూడు రోట్ల రూపాయలు విలువైన సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయని, మండలానికి తాగునీరు మరో రెండు కోట్లు చొప్పున నిధులు విడుదలయ్యాయని, ఎమ్మెల్యే తెలిపారు. పంచాయతీలకు వస్తున్న నిధులలో ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎంపీడీవో కట్టా శ్రీనివాస్ పంచాయతీ రాజ్ డీఈ చంద్రమౌళి, ఎన్‌ఆర్జీఎస్ ఇన్‌చార్జి ఏపీడీ బాబురావు, పంచాయతీ రాజ్ ఏఈ శ్రీరామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కూరపాటి భాస్కరరావు, గ్రామ సర్పంచ్ మాధవి, పార్టీ నాయకులు శ్రీనివాసులు, గొర్రెపాటి మల్లిఖార్జున, షేక్ మౌలాలి, పొంతగాని ఆదిశేషయ్య, ఎం. వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ భాష, షేక్ ఖాజావలి, చిట్టాపత్తిన సోమయ్య, మర్లపాటి ప్రసాద్‌రావు, గనిపినేని వినీత్, సోంపల్లి మనోహర్, మద్దెల రామారావు, గొర్రెపాటి సాంబయ్య, సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ రఫీ, కరిముల్లా, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, కంకణాల సుబ్బు నాయుడు, గాలంకి ప్రసాద్, నాగేశ్వరరావు, అల్లం సుబ్బారావు, బాసం ప్రసాద్, నాగేశ్వరరావు, అల్లం సుబ్బారావు, బాసం ప్రసాద్, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన చేజర్ల టిడిపినాయకులు



**చేజర్ల డిసెంబర్ 5 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదా య, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డిని శనివారం చేజర్ల మండలం టిడిపినేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. విజ యవాడ క్యాంపు ఆఫీసులో ఉన్న మంత్రిని చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు కొమ్మి సిద్దులనాయుడు, చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్, చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతుల నాయుడు కలిశారు. మండలంలోని పరిస్థితులు గురించి వివరించారు.

## రైతుల కష్టాలు చూస్తుంటే ఆవేదన కలుగుతుంది : కాకాణి



**మనుబోలు డిసెంబర్ 6 ప్రభాతవార్త** మనుబోలు మండలంలో రైతులతో కలిసి వరద ప్రవాహానికి పొంగిపొర్లుతున్న వాగులను గండిపడ్డ కాలువలను నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం నాడు ఆయన మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు వారు పడుతున్న అవస్థలను తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు స్దానిక నాయకులతో కలిసి అధి కారులు దొంగ బిల్లులు చేసుకొని అభివృద్ధిని వదిలేశారని యూరియా అందక అవస్దలు పడుతున్న రైతులకు ఇప్పుడు ఇలా నారుమడులు నీటమునిగి అపారనష్టం వాటిల్లిందని ఆవేదన చెందారు, రైతులకు తక్షణ సాయం ప్రభుత్వం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వజ్రమ్మ, బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, దాసరి బాస్కర్‌గౌడ్ కిషోర్‌నాయుడు, దాసరి మహేంద్ర వర్మ తదితర మండల నాయకులు రైతులు పాల్గోన్నారు.

## స్మార్ట్ స్ట్రీట్ బజార్ ను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి నారాయణ

**నేరుగా దుకాణదారుల వద్దకు వెళ్లి బాగోగులు అడిగి తెలుసుకున్న మంత్రి**
**ఏం ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని సూచన**
**వ్యాపారాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా**



**నెల్లూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త–వైద్యం :** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు మైపాడు గేట్ సెంటర్ వద్ద నిర్మించిన స్మార్ట్ స్ట్రీట్ బజార్ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకస్మికంగా పరిశీలించారు.. ఎలా ఉన్నారు, వ్యాపారాలు ఎలా జరుగుతున్నాయి అంటూ దుకాణదారుల వద్దకు వెళ్లి ఆరా తీశారు .మీకేం ఇబ్బంది ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు... వ్యాపార అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని వారికి భరోసా కల్పించారు... అయితే మంత్రి నేరుగా స్మార్ట్ స్ట్రీట్ దుకాణాల్లో ఫుడ్ వెరైటీలను రుచి చూసి మెచ్చుకున్నారని..మెప్మా మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు... కార్పొరేషన్ ,మెప్మా అధికారులతో కలిసి దుకాణాల్లో అమ్ముతున్న వెరైటీలను టేస్ట్ చేయటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్ ,మెప్మా పీడీ లీలా రాణి ,నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు మాజీ జెడ్పిటీసి విజేతా రెడ్డి ,కార్పొరేషన్ అధికారులు , స్థానిక టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేద్దాం

### మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సాహెబ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నగర పాలక మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ శనివారం తెలి పారు. అంబేద్కర్ 96వ వర్ధంతిని పురస్కరించు కొని స్థానిక విఆర్‌సి కూడలిలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి శ్రాద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జాతీయ నాయకులలో అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తిగా నిలిచి పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాంగపరంగా అనేక చట్టాల రూపకల్పనతో వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. కులమతాలకు అతీతీంగా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే నేటికి ఐక్యంగా భారతదేశం ఉందని తెలిపారు.

## నగర రోడ్ల అక్రమణలు తొలగింపు : కమీషనర్





**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వై. ఓనందన్ స్థానిక ఎస్2 థియోటర్ రోడ్డులోని అక్రమణలు తొలగింపు పనులను శనివారం పరిశీలించారు. అక్రమణల తొలగింపు అనంతరం డ్రైవ్ కాలువ ద్వారా మురుగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. కాలువ ద్వారా మురుగునీరు సాఫీగా ప్రవహించేందుకు అవసరమైన మరమ్మత్తు పనులు అదనపు నిర్మాణాలను చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమీషనర్ ఆదేశించారు. అనంతరం టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలసి స్థానిక జిఎన్‌రోడ్డు, సుబేదారుపేట, నక్కలోళ్ళసెంటర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరపాలక సంస్థపట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన రోడ్డు మార్జిన్‌దాటి ఎలాంటి నిర్మాణాలు, దుకాణాలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల అక్రమణ, అక్రమ నిర్మాణ దారులను ఎట్టి పరిస్తితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళికవిభాగం సర్వేయర్, ఇంజనీరింగ్ అదికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి రెవెన్యూ అధికారులు సన్మానం



**కొడవలూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకి మండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని స్థానిక తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డి, మండల రెవెన్యూ అధికారులు మర్యాద పూర్వకంగాకలిసి పుష్పగుచ్చం అందజేశారు. రెండేళ్ళ నుంచి తహశీల్దార్ కార్యాలయ భవ నం శిధిలావస్తకు చేరుకోవడంతో ఇరిగేషన్ కార్యాలయంలో తాత్కాళిక భవనంలో విధులు నిర్వహిస్తున్నామని, నూతన భవన ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ సారంగపాణి, జూనియర్ అసిస్టెంట్ అశ్విన్, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు

### అందజేయాలని వ్యవసాయ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే



**మనుబోలు డిసెంబర్ 6 ప్రభాతవార్త** గతమూడు రోజుల వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించిన సరేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శనివారం ఆయన మనబోలు మండలంలోని ముంపుకు గురైన ప్రాంతాలైన బదవోలు వెంకటన్నపాళెం ,కట్టువపల్లి పిడూరు పాళెం కొలనుకొదురు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని పంట పొలాలు సముద్రాలను తలపించాయన్నారు. ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉండి భరోసా కల్పించాలని అనారోగ్యంతో ఉన్న వచ్చానని తెలిపారు. గత మూడు రోజుల వరకు ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచాయని నేడు కొంచెం వరద వృద్ధితి తగ్గడంతో రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. వేలాది ఎకరాల్లో వరి నాట్లు దెబ్బతిన్నాయని రైతులకు ఉచితంగా విత్తనాలు అందజేయాలని వ్యవసాయ శాఖమంత్రికి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఇలా వరద ముంచెత్తడానికి ప్రధాన కారణం కృష్ణపట్నం పోర్టువాళ్ళు కండలేరు మీదుగా చిల్లకూరు, ముత్తు కూరు మండలాలను కలుపుతు బ్రిడ్జిని నిర్మించారని ఆబ్రిడ్జిని వాళ్ళ సొంత డిజైన్ చేసి కట్టారని అక్కడ పరిస్దితులకు తగ్గట్టుగా సరిగా కట్టలేదని దాని వల్ల ప్రాణాలకు ముప్పు వచ్చిందన్నారు. కొంచెం వెడల్పు చేసి కిట్టి ఉంటే ఇలా జరిగి ఉండదని వాళ్ళు ట్రాన్స్ పోర్టుమాత్రమే దృష్టిలో పెట్టుకొని నిర్మించారని ప్రజల ప్రాణాలను వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితులలో ప్రజలు రైతులను ప్రభుత్వ ద్వారా ఆదుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని నాయకులు అధికారులు పాల్గోన్నారు.

## చైర్‌పర్సన్ చొరవతో మలిదేవికి మరమ్మత్తులు



**బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త** వర్షాల నేపధ్యంలో ముస్సిపాల్టీలోని మలిదేవి బ్రిడ్జిపై గుంత లు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ,బుచ్చిరెడ్డిపాళెం ముస్సిఫల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళీ దృష్టికి తీసుకెళ్ళగా చైర్‌పర్సన్ వెంటనే స్పందించి కమీషనర్ బాలకృష్ణ తోమాట్లాడి బుచ్చిరెడ్డిపాళెం ముస్సిపాల్టీ జెసిబి ద్వారా రోడ్డును తాత్కాలిక మరమ్మత్తులు చేయడ మైనదని చైర్‌పర్సన్ తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్‌తో ముస్సిఫల్ కమీషనర్ డి. బాలకృష్ణ, వైస్ చైర్మన్ యరటపల్లి వెంకట శివకుమార్‌రెడ్డి పాల్గోన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సేవలు అజరామరం



**కావలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సేవలు భారత చరిత్రలో అరామరం అంటూ పట్టణ టిడిపి నాయకులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావు ఆద్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డు వద్ద ఆయన విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అనగారిన వర్గాల హక్కుల కోసం, మహిళల సాదికారత కోసం, సమాజ మార్పు కోసం ఆయన చేసిన పోరాటాలు అందరికి ప్రేరణగా నిలిచాయన్నారు. ఏఎంసి ఛైర్మెన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఏగూరి చంద్రశేఖర్, మేడికొండ సుకుమార్, దావులూరి దేవకుమార్, వల్లేరు కిరణ్‌కుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, అక్కిలిగుంట సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల నెరవేరనుంది.. పొట్టేపాలెం బ్రిడ్జి జనవరి 5న శంకుస్థాపన




**నెల్లూరు రూరల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త** నెల్లూరు రూల్ ప్రజలు ఎన్నో ఏళ్ల ఆశ నెరవేరుతోంది. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో పొట్టేపాలెం బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు శ్రీకారం చుడుతున్నారు. జనవరి 5వ తేదీ ఉదయం 10 గంటల 5 నిమిషాలకు రూ.5 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు శంకుస్థాపన కానున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించిన శ్రీధర్‌రెడ్డి, రూరల్ అభివృద్ధి జాతర కొనసాగుతుందని శంకుస్థాపన జరిగిన బ్రిడ్జిని 8నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. పొట్టేపాలెం కలుజు బ్రిడ్జి పూర్తి కాక ముందే ములుముడి కలుజు బ్రిడ్జికి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ములుముడి బ్రిడ్జి పూర్తైతే ఎన్నికల్లో ఇచ్చిన 100 శాతం హామీలు నెరవేరుతాయని, ప్రజలు వరుసగా మూడు సార్లు భారీ మెజార్టీతో తమను గెలిపించిన నమ్మకాన్ని అభివృదితో తీర్చుకుంటామని చెప్పారు. రూరల్ కాదు, నెల్లూరు కార్పొరేషన్‌లో కూడా త్వరలో రెండో విడత అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు.

## నిశ్శబ్దంగా పెరుగుతున్న గుండె వ్యాధులు

**- తీర ఆంధ్రను ప్రభావితం చేస్తున్న ఈ నిశ్శబ్ద ఆరోగ్య సంక్షోభాన్ని అరికట్టాలంటే, శరీరం పంపే చిన్న సంకేతాన్ని సీరియస్‌గా తీసుకోవాలి అంటున్నారు**
**- మెడికవర్ హాస్పిటల్స్ గుండె వ్యాధి వైద్య నిపుణులు : డాక్టర్ విఘ్నచరణ్**




**నెల్లూరు, డిసెంబర్ 6, ప్రభాత వార్త –వైద్యం** భారతదేశంలో హృదయ వ్యాధులు వేగంగా పెరుగుతూ, పెద్దల మరణాల్లో ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 5-6 శాతం మంది పెద్దలు గుండె సంబంధిత సమస్యలను అనుభవిస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా తీర ఆంధ్ర ప్రాంతం– నెల్లూరు, ప్రకాశం గుంటూరు వంటి జిల్లాల్లో వాల్వ్ వ్యాధులు ,బ్లాకేజీలు, ఇన్‌ఫెక్షన్ తర్వాత వచ్చే గుండె సమస్యలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ వృద్ధిలో అత్యంత ఆందోళనకర విష యం– లక్షణాలు ప్రారంభంలో చాలా నిశ్శబ్దంగా ఉండటం. గ్రామీణ దక్షిణ భారత దేశంలో గుండె సంబంధిత మరణాల్లో దాదాపు 30శాతం కేసులు లక్షణాల్ని నిర్లక్ష్యం చేయడం వల్లనే సంభవిస్తు న్నా యని కార్డియాక్ నిపుణులు చెబుతున్నారు. ఉబ్బ సం, కాళ్ల వాపు, హృదయ స్పందనలు అసహజంగా ఉండటం, పనులు చేసేటప్పుడు త్వరగా అలసి పోవడం మొదట్లో పెద్ద సమస్యలా అనిపించక పోవచ్చు. ఈ లక్షణాలు పని ఒత్తిడి, వయస్సు పెరుగుదల లేదా శరీర బలహీనతలా కనిపిస్తాయి. కానీ ఈ చిన్న సంకేతాలే గుండె వ్యాధుల మొదటి అడుగులు. ఇటీవల కాలంలో నెల్లూరు సమీ పంలోని 48 ఏళ్ల వ్యక్తి విషయంలో ఇదే జరిగిం ది. తక్కువ శ్రమకే అలసట పెరుగుతున్నా పట్టిం చుకోలేదు. చివరకు మెట్లెక్కడమే కష్టంగా మారినప్పుడు కుటుంబ సభ్యుల ఒత్తిడితో హాస్పిటల్‌కు వెళ్లాడు. పరీక్షల్లో తీవ్ర మైట్రల్ వాల్వ్ వ్యాధి బయటపడింది. చిన్న నాటి గొంతు ఇన్‌ఫెక్షన్లు సరైన సమయంలో చికిత్స కాకపోతే ఏర్పడే ప్రమాదాలలో ఇదొక్కటే. శస్త్ర చికిత్స సమయానికి చేయడంతో అతను కొద్ది వారాల్లోనే పూర్తిగా కోలుకున్నాడు. ఈ సంఘటన ఒకస్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది. గుండె వ్యాధులు పెద్దఆ కనిపించకపోయినా, వాటి ప్రభావం మాత్రం తీవ్రమై ఉంటుంది.

గుండె వ్యాధులు చాలా సంవత్సరాలు శరీరంలో నిశ్శబ్దంగా పెరుగుతుంటాయి. రోగులు ఉబ్బసం స్పష్టంగా అనిపించే సమయానికి గుండె ఇప్పటికే ఒత్తిడిలోకి వెళ్లిపోయి ఉంటుంది. సమస్యను ముందుగా గుర్తిస్తే చికిత్స ఎప్పుడూ సులభం, ప్రమాదాలు తక్కువ. వైద్య నిపుణులు 35 ఏళ్లపై వయస్సు గల వారు– ప్రత్యేకించి రక్తపోటు, షుగర్, ఎక్కువ సేపు కూర్చునే జీవనశైలి, చిన్నపాటి గొంతు ఇన్‌ఫెక్షన్ల చరిత్ర లేదా కుటుంబంలో గుండె వ్యాధులు ఉన్నవారు. తప్పనిసరిగా రొటీన్ హార్ట్ చెక్ అప్స్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. సాదా ఈకో, ఈసీజీ వంటి ప్రాథమిక పరీక్షలతోనే చాలా వ్యాధులను ప్రమాద దశకు ముందే గుర్తించడం పూర్తిగా సాధ్యం.

## ఘనంగా హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** 63వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ముఖ్య అతిధిగా విచ్చేసి పోలీసు వాయిద్యాల మధ్య గౌరవ వందనం స్వీకరించి, హోంగార్డ్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న హోం గార్డుల దాతృత్వ సేవలు అభినందనీయమన్నారు. హోంగార్డ్స్ సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. నీతి, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ హోంగార్డ్ వ్యవస్థకు, పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరనియంత్రణ, తుఫాన్ విపత్తు సమయంలో హోంగార్డుల సహకారం, ప్రజలకు చేసిన సేవలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పోలీసు యూనిఫాం ధరిస్తున్నందుకు మనమంతా గర్వపడాలని, పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ క్యాంటీన్ లో సరుకులు, పోలీస్ హాస్పిటల్ లో ఉచిత వైద్యం, పిల్లల కాలేజ్ సీట్ల కేటాయింపులోనూ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించే మెన్ గ్రీవెన్స్‌ను వినియోగించుకోవాలని, ఎటువంటి సమస్యనైన తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసులతో సమానంగా డ్రైవర్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, కంప్యూటర్ ఆపరేటింగ్ ఇలా చాలా రకాల విధుల్లో హోంగార్డుల పాత్ర కీలకమన్నారు. జిల్లాలో మొత్తం మహిళలతో కలిపి 701 మంది హోం గార్డులు ప్రధాన విభాగాలలో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం అనారోగ్యంతో మరణించిన హోంగార్డ సురేష్ భార్యకు అపాయింట్ మెంట్ ఆర్డర్ అందజేశారు. తదుపరి ఈ ఏడాది కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 26 మంది హోం గార్డులకు ఎస్పీ ప్రశంసా పత్రాలను అందించి, అభినందించారు. అనంతరం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నుండి కెవిఆర్ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్‌పి(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, హోంగార్డ్స్ డిఎస్పి వెంకట రమణ, నెల్లూరు టౌన్ ఇంచార్జ్ డిఎస్పీ గిరిధర్ రావు, నెల్లూరు రూరల్ డిఎస్పి జి. శ్రీనివాసరావు, ఎస్బి డిఎస్పీ శ్రీనివాస రావు, ఆర్ఐ హెచ్‌జి పోల్ రాజ్, ఏఓ చంద్రమౌళి, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పోలీసు యూనిట్ డాక్టర్ అఖిలేష్, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మద్దిపాటి ప్రసాద్, టౌన్, రూరల్, ఎస్‌బి1, 2, సిసిఎస్, పిసిఆర్, ఎస్సి, ఎస్టి సెల్ సిఐలు, ఆర్ఐ వెల్ఫేర్, ఎంటి, డిటిసి, ఆర్‌ఎస్‌ఐలు, ఇతర పోలీసు అధికారులు, హోంగార్డ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరులో జన జాతరగా ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం

**భగత్ సింగ్ కాలనీ వాసుల చిరకాల కల నెరవేర్చిన మంత్రి నారాయణ**
**1429 మందికి శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు చేయడంపై హర్షం**
**రెండో విడతలో 134 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి**
**గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డ మంత్రి**



**నెల్లూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త–వైద్యం :** గత ప్రభుత్వం చెల్లని పట్టాలు ఇచ్చి భగత్ సింగ్ కాలనీ వాసులను మోసం చేసిందని రాష్ట్ర పురపాలక పట్టనాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నగరం లోని 53, 54 డివిజన్లను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడమే తన ముఖ్య లక్ష్యమని అన్నారు.. వెంకటేశ్వరంలో జాతరలా ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. తమ కల సాకారం చేసిన మంత్రి నారాయణకు లబ్ధిదారులు ఘనంగా స్వాగతం పలికారు.. 1429 మందికి శాశ్వత ఇంటి పట్టాలను మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు రెండోవిడతలో భగత్ సింగ్ కాలనీకి చెందిన 134 మందికి పట్టాలు మంత్రి నారాయణ పంపిణీ చేశారు . ప్రధానమంత్రి ఆవాసయోజన 2 .0 కింద గిరిజన కాలనీకి చెందిన 88 మందికి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేసి..స్థలం ఉండి ఇల్లుకట్టుకోవాలని దరఖాస్తు చేసుకొన్న 418 మందిలో 13 మందికి 2 .5 లక్షల చెక్కులు మంత్రి నారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు భగత్ సింగ్ కాలనీ వాసుల ఆనందం చూసి నాకు చాలా సంతోషంగా ఉందని..ఎన్నికల సమయంలో వారి సమస్యను నా దృష్టికి తీసుకొ చ్చారని తెలిపారు..ఐతే గతప్రభుత్వం చెల్లని పట్టాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు..శాశ్వత పట్టాలు ఇప్పించి న్యాయం చేయమని స్థానిక ప్రజలు కోరారని..కూటమి ప్రభుత్వం వస్తే తప్పక చేస్తానని మాట ఇచ్చినట్లు గుర్తు చేశారు.. అధికారంలోకి వచ్చాక సీఎం దృష్టికి తీసుకొని వెళ్లి అన్నిశాఖలను సమన్వయం చేసి సమ స్యను కొలిక్కి తీసుకొని వచ్చానని తెలిపారు.. క్యాబినెట్ లో పెట్టి 1429 శాశ్వత పట్టాల పంపిణీకి అనుమతులు మంజూరు చేయించి..తొలివిడతలో 633 మందికి వర్చువల్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ద్వారా పట్టాలు అందజేసినట్లు తెలిపారు..ఈరోజు రెండో విడతగా 134 మందికి పట్టాలు అందజేసామన్నారు..ఐదేళ్లలో సిటీ లో 5 వేల మందికి పట్టాలు ఇప్పించాలన్నది తన లక్ష్యం అని తెలిపారు..పేదరికం నుంచి వచ్చాను కాబట్టి.. గుడిసెల్లో జీవనం ఎంతకష్టమో స్వయంగా అనుభవించానని..సిటీలో 53, 54 డివిజన్లలోనే పేదలు ఎక్కువగా ఉంటారని..వారందరికి అండగా వుండటం నా బాధ్యత అని తెలిపారు..నెల్లూరులోనే 53, 54 డివిజన్లను నెంబర్ 1 గా తీర్చిదిద్దడమే తన లక్ష్యంమన్నారు..2014 లో పేదలకోసం దేశం లో ఎక్కడా లేని విధంగా టిడ్కో ఇళ్లకు శ్రీకారం చుట్టామన్నారు..వాటిల్లో కూడా గతప్రభుత్వం గందరగోళ పరిస్థితి సృష్టించిందన్నారు..టిడ్కో ఇళ్ళను పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకొంటామని మంత్రి నారాయణ తెలియజేశారు... ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, ఆర్డీవో అనూష ,సిటీ ప్లానార్ హిమబిందు, 53,54 డివిజన్ల కార్పొరేటర్లు దేవరకొండ సుజాత, సఫియా, డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ జహీర్, కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ జమీర్..53 వ డివిజన్ ప్రెసిడెంట్ సుధాకర్ , 54 ప్రెసిడెంట్ షాహిద్ టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.